# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 10 డిసెంబర్ 2023


## షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం



కడప క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త

నగరంలోని ప్రకాష్‌నగర్‌లో శనివారం ఒక కారు బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న కడప అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పూర్తిగా నివారించడం జరిగింది. ఈ ప్రమాదంలో రెండు కార్లు పాక్షికంగా కాలి నష్టం వాటిల్లినట్లు జిల్లా అగ్నిమాపక అధికారి తెలిపారు.

## పంటనష్టం పరిహారం కోసం రైతులకు అండగా జనసేన

### రాజంపేట జనసేన నేత శ్రీనివాసరాజు

రాజంపేట అర్బన్, డిసెంబరు 9 ప్రభాతవార్త



ఉమ్మడి కడపజిల్లాలో తుఫాను వల్ల కోట్ల రూపాయల పంటనష్టం కోల్పోయిన ప్రతిరైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రాజంపేట నియోజకవర్గ జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు డిమాండ్ చేశారు. శనివారం తుఫాను వల్ల జరిగిన పంట నష్టాన్ని ఆయన పరిశీలించారు. శేషమాంబ పురం, బాలిరెడ్డిగారిపల్లె గ్రామాల్లో పర్యటించారు. రైతులను పంటనష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పంటనష్టపరిహారం కోసం రైతులపక్షాన పోరాడేందుకు కూడా సిద్ధమేనన్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు నరసింహులు, రాజేష్ వర్మ, శ్రీను, సుబ్రమణ్యం, రవీంధ్ర, వెంటరాజు, నందలూరు మాజీ జడ్‌పిటిసి శివరామరాజు, ఆకుల చలపతి, సివిఆర్ కుమార్, చిట్టే భాస్కర్, మౌలా పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి నీటితో చెరువులు

## పంట సాగుకు సిద్ధమవుతున్న రైతన్న...
## పంట కాలువల బాగును మరిచిన అధికారులు



చిట్వేలి, డిసెంబరు 9 ప్రభాతవార్త

ఈ యేడాది వర్షాలు లేవనుకున్న తరుణంలో తుఫాను దయవల్ల ఒక రాత్రికి మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు పూర్తిస్థాయి నీటితో నిండడంతో అన్నదాతలో ఆనందం కనిపించింది. ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయ, మునగ, పూల సాగు రకాలను సాగు చేసిన రైతులు పెద్దఎత్తున నష్టపోయారు. కాగా చెరువులు నిండాలి, వరి పంటలు పండాలి, అందరి కడుపులు నిండాలి అన్నది సత్యం. ఈ క్రమంలో మండల వ్యాప్తంగా అన్నదాతలు వరిపంట సాగుకు సన్నద్ధమయ్యారు. అయితే పెద్దఎత్తున పంట కాలువలను ఆక్రమించి భవనాలను నిర్మించగా వాటిని సమన్వయంతో అడ్డుకోవాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఒకరిమీద మరొకరు బాధ్యతలు బదలాయించుకుంటూ మిన్నకుంటున్నారన్న విమర్శలు మండలవ్యాప్తంగా వినిపిస్తున్నాయి. చెరువులు బాగోగులను చూసే ఆయకట్టు వ్యవస్థకు ప్రస్తుత ప్రభుత్వం మంగళం పాడడంతో పంట కాలువల బాగును పట్టించుకనే నాధులు లేక రైతులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇబ్బందులు తెలిపేందుకు మండల పరిధిలో నీటిపారుదల అధికారులు కూడా లేకపోవడం విచారకరమంటూ రైతులు ఇదేమి న్యాయం అంటూ ప్రశ్నిస్తు న్నారు. పంట కాలువలు ఆక్రమించడంతో వర్షపునీరు రోడ్డుమీద చేరి జనా వాస జీవనానికి కష్టతరంగా మారింది. దోమలు, విష పురుగులు వృద్ధి చెందే అవకాశం లేకపోలేదు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం పంట సాగుకు సన్నద్ధ మవుతున్న తరుణంలో అధికారులు పర్యవేక్షించి పంట కాలువలను బాగుచేసి రైతులకు చేయూతనివ్వాలని మూకుమ్మడిగా కోరుతున్నారు.

# సర్పంచుల ఆశయం నెరవేరేనా?

## ఏకగ్రీవ పంచాయతీలకు అందని నజరానా....

రాయచోటి,డిసెంబర్09,ప్రభాత వార్త:



పంచాయితీ పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అరా కొర నిధులతో గ్రామ పంచాయితీ,పాలకవర్గాల బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆరా కొర నిధులతో గ్రామ పంచాయితీల అభివృద్ధి సర్పంచుల ఆశయం నెరవేరడం లేదు. వాస్తవ పరిస్థితులు చెప్పుకొని సర్పంచులు అంతర్మాదనం చెందుతున్నారు. గ్రామ పాలనలో తమ ముద్ర కనిపించేలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పంచాయితీలకు కొరులుదీరిన పాలకులకు నిరాశే ఎదురైంది. ఆర్థిక సంఘ నిధులతో అవసరమైన పనులు చేపట్టాలనే సంకల్పంతో కార్యాచరణకు సిద్ధమైన సర్పంచు లకు ఖాళీ ఖజానాలు వెక్కిరిస్తున్నాయి. పంచాయితీ ఖాతాల్లో ఉన్న 14,15 వ ఆర్థిక సంఘ నిధులు మూడో కంటికి తెలియకుండా ప్రభుత్వం గతంలో విధ్యుత్ బకాయిలకు మళ్లించుకుంది. ఏకగ్రీవ పంచాయితీలకు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక నజరానా కూడా మంజూరు కాలేదు. ఉన్న నిధులు కూడా ఖర్చు చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో గ్రామాల్లో ఉత్సవ విగ్రహాలుగా మారిపోయామని ఆవేధన సర్పంచుల నుండి వ్యక్తమవుతుంది. గ్రామంలో ఏ సమస్య నెలకొన్నా ప్రజలు వెంటనే సర్పంచుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ఖజానాలో చిల్లిగవ్వ లేని పరిస్థితుల్లో సమస్యలు సమస్యలుగానే మిగిలాయని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో గ్రామ పంచాయితీ వ్యవస్థ చాల కీలకమైంది. పంచాయితీ ఖాతాలు ఆర్థిక సంఘం నిధులు సాధారణ నిధులు ఉన్న వాటిని వినియోగించుకోలేని పరిస్థితిలో సర్పంచులు ఉన్నారు. ఫలితంగా ఏ పనులు చేయలేని పరిస్థితి నెలకొంది. గ్రామ పంచాయితీలకు ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత బాధ్యతలు స్వీకరణ కోసం నెల రోజులు ఎదురు చూసి 2021 ఏప్రిల్ మూడో తేదీన బాధ్యతలు చేపట్టారు. అనంతరం నెల తర్వాత చెక్ పవర్ ఇచ్చారు. ఎన్నా ఆశలతో బాధ్యతను చేపట్టిన సర్పంచులకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు తలనొప్పగా మారాయి. అధికార పార్టీ సర్పంచులు ప్రభుత్వ విధానాల పట్ల అసంతృప్తితో రగిలిపోతున్నా పైకి మాత్రం నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఏకగ్రీవ పంచాయితీలకు ఎన్నికల సందర్భంగా రాష్ట్రప్రభుత్వం నజరానాను ప్రకటించింది. ప్రభుత్వం ఇచ్చే నజరానాతో గ్రామ అభివృద్ధి చేసుకోవచ్చనే సత్సంకల్పంతో పలు గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. 2021 ఏప్రిల్ 3వ తేదీ నుండి పంచాయితి పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రోత్సాహక నిధుల కోసం ఎదురుచూపులు చూస్తూనే ఉన్నారు. అయితే ఎన్నికలు జరిగి రెండేళ్ళు పూర్తయి మూడో సంవత్సరంలో కొనసాగుతుంది. నేటికీ ప్రభుత్వం ప్రకటించిన నజరానా నేటికి ప్రభుత్వం విడుదల చేయలేదు పంచాయితీ పాలక వర్గాలు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నిధుల లేని కారణంగా ఒక ప్రక్క పంచాయితీల్లో చేసే వీలు లేక ఇక్కట్లు పాలవుతున్నాయి, పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం గుంజేసుకుంటుంది. దీంతో పంచాయితీల్లో కనీస అవసరాలు అయిన పారిశుద్య చర్యలు చేపట్టేందుకు నిధులు అందుబాటులో లేక పంచాయితీ సర్పంచులు సతమతమౌతున్నారు. ఆర్థిక సం ఘం నిధుల నించి ఇప్పటికే రెండు విడతలుగా విధ్యుత్ బకాయిలు చెల్లించినా ఇంకా బకాయిలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో తాజాగా అధికారులు అందుబాటు లో ఉన్న నిధులను చెల్లించాలంటూ వీసి ద్వారా మౌఖికాదేశాలు జారీ చేశారు. మరో విడత పంచాయితీలకు జమ కావాల్సిన నిధులకు రెక్కలు వచ్చాయి. పంచాయితీ ఖాతల్లో ఉన్క నగదును విద్యుత్ బిల్లుల రూపంలో చెల్లిస్తే మిగిలిన పనులకు నగదు ఎక్కడి నుండి తీసుకురావాలి అని సర్పంచులు కార్యదర్శులు ప్రశ్నిస్తు న్నారు. నిధుల మళ్లింపుపై సర్పంచులు ఉద్యమానికి సిద్దమవుతున్న తరుణంలో ఉద్యమంలో అధికార పార్టీ సర్పంచులు కూడా బాగస్వాములు అవుతున్నారు. ప్రభుత్వం పంచాయితీ నిధుల విషయంలో మరోసారి పుపరాలోచన చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం గ్రామ పంచాయితీ నిధుల వినియోగం పై ఉన్న ఆంక్షలు తొలగించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని సర్పంచులు కోరుతున్నారు.

# జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తున్నాం

## ఉమ్మడి జిల్లాల సర్వసభ్యసమావేశంలో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి

**వైఎస్ఆర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, అరటి పంటకు పరిహారం ఇవ్వాలని, ఉపాధి హామీ పనుల్లో.. గ్రావెల్ రోడ్డు నిర్మాణాలను చేపట్టాలనే ఏకగ్రీవ తీర్మానం**






కడప డిసెంబర్ 10, ప్రభాతవార్త

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయ కృషి ఫలితంగా వైఎస్ఆర్ జిల్లా.. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తోందని.. చెప్పడానికి గర్విస్తున్నామని.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు.

శనివారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, కమలాపురం, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ఆర్టీసీ చైర్మన్ ఈ. మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో తొలుత జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో ముందుకెళుతున్నామన్నారు. అంతేకాకుండా.. అన్నమయ్య జిల్లాలో.. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్దితో పనిచేయాలని కోరారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల బిల్లులను ప్రణాళిక ప్రకారం క్లియర్ చేయడం జరుగుతోందని, ఇంకనూ ఏవైనా పెండింగ్ ఉంటే.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. అనంతరం.. సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబందిత శాఖల అధికారులు బాధ్యతగా తీసుకుని పరిష్కారం చూపాలన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వై ఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలని కోరారు. కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ.. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని... పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలువురు జడ్పిటిసి, ఎంపిటిసిలు లేవనెత్తిన పలు అంశాలకు జేసీ విపులంగా వివరించారు. జిల్లా.అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు.

అనంతరం అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించారు. పలువురు ఎంపిటిసిలు, జెడ్పిటిసీ సభ్యులు లేవనెత్తిన అనేక అంశాల పైన సుదీర్ఘంగా సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తోపాటు పలువురు సభ్యులు మాట్లాడుతూ.. జిల్లాలో కరువు మండలాలను ఎంపిక చేసే విషయంలో.. ఈ విధమైన ప్రమాణికాల ఆధారంగా.. సర్వే చేపట్టారో.. వివరించాలని కోరడంతో.. జిల్లా వ్యవసాయ శాఖాధికారి క్షుణ్ణంగా వివరించారు. కాజీపేట మండలంలో వ్యవసాయ విస్తారణాధికారులు, వ్యవసాయ సహాయకుల కొరత ఉందని... ఇతర మండలాల నుండి డిప్యుటేషన్ పై అయినా నియమించాలని కోరడంతో.. జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ.. జనవరి 5 వరకు అధికారులకు బిఎల్వోల విధుల్లో ఉన్నందున అంతవరకు ఎవరినీ కేటాయించలేమన్నారు. బి.కోడూరు మండలంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి... పీహెచ్సిల పరిధిలో నే స్టాఫ్ క్వారటర్స్ కట్టించాలని.. కోరడంతో.. 24 గంటలు అక్కడే నివాసం ఉండేలా చర్యలు తీసుకోగలిగితే.. ప్రపోజల్ పెడతామన్నారు. ఇంకా పలువురు జెడ్పిటీసిలు స్థానికంగా ఉన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

వైఎస్ఆర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, అరటి పంటకు పూర్తి ఇన్సూరెన్స్ కవరేజీ ఇవ్వాలని, ఉపాధి హామీ పనుల్లో.. గ్రావెల్ రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని.. ప్రతిపాదిస్తూ సభముఖంగా ఏకగ్రీవ తీర్మానాలు చేయడం జరిగిందని జెడ్పి చైర్మన్ సర్వ సభ్య సమావేశంలో పేర్కొన్నారు. సమావేశంలో అజెండాలో అంశాలను, సభ్యులు లేవనెత్తిన అంశాలను నమోదుచేసిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

గత జెడ్పి సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబందించిన అక్షన్ టేకన్ రిపోర్ట్ ను జెడ్పి చైర్మన్ సభాముఖంగా చదివి వినిపించారు.







# మహిళల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషి..

## – మెప్మా సీఆర్‌సీ భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి రూరల్, డిసెంబరు 9, ప్రభాతవార్త

మహిళల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని కొత్తపల్లెలో రూ.9 లక్షలు మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించిన మెప్మా సీఆర్‌సీ భవన ప్రారంభోత్స వంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, కౌన్సిలర్లతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లె ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొ న్నారు. జగనన్న ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అర్హులైన ప్రతి ఒక్క పేద వాడికి జగనన్న సంక్షేమ పథకాలు అందడం అభినందనీయమని దేశంలో ఎక్కడాలేని పాలన జగనన్న అందిస్తున్నారని కొనియాడారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, వైసీపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్, కౌన్సిలర్ కొలిమి హరూన్ బాషా, సీనియర్ నాయకులు రిజ్వాన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అహమ్మద్, అల్తాఫ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యాం వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, భాస్కర్, నవరంగ్ నిస్సార్, కోఆప్షన్ సభ్యులు అయ్యవారురెడ్డి, హజరత్ ఖాదర్‌వలీ, జావీద్, అమీర్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3168 కేసులు పరిష్కారం







కడప డిసెంబర్ 09, ప్రభాతవార్త

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 09-12-2023 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది.

జిల్లా వ్యాప్తంగా 23 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. కడప నందు 6, ప్రొద్దుటూరు నందు 3, రాజంపేట నందు 1, రాయచోటి నందు 3, బద్వేల్ నందు 2, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, మైదుకూరు, సిద్ధవటం, నందలూరు, రైల్వేకోడూరు నందు ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో గౌరవ జి. శ్రీదేవి అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కక్షిదారులను కోరినారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.గీత , నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీన బాబు, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కవిత , అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రదీప్ కుమార్, గౌరవ ఎక్సైజ్ కోర్టు జడ్జ్ జె.హేమ స్రవంతి ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.నందిని , రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.భార్గవి, బార్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, న్యాయవాదులు, కక్షిదారులు, పత్రికా విలేకరులు మొదలగొను వారు పాల్గొన్నారు. జాతీయ లోక్‌అదాలత్‌లో జిల్లావ్యాప్తంగా 3168 కేసులు పరిష్క రించబడినవి. మొత్తము కక్షిదారులకు చెల్లించడం జరిగినది. జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు లోక్ అదాలత్ మెంబెర్స్, కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకోవడం జరిగినది.

మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది.

జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినందులకు గాను న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, వైద్య అధికారులకు, పత్రికా సిబ్బందికి, డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ అధికారులకు, రవాణాశాఖ అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ అధికారులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ అధికారులకు, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు, పత్రికా విలేకరులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కులకు, అగ్రికల్చరల్ అధికారులకు మిగతా శాఖల అందరికీ గౌరవ జి. శ్రీదేవి, అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆఫీసు మార్చారు బోర్డు మరిచారు

ముద్దనూరు, డిసెంబర్ 9,ప్రభాత వార్త:




ముద్దనూరులోని సచివాలయం 2 కార్యాలయంను డిసెంబర్ ఒకటో తేదీ ముద్దనూరు మేజర్ పంచాయతీకి బదిలీ చేయడం జరిగింది అప్పటినుంచి ముద్దనూరు గ్రామంలోని ప్రజలు నిత్యం సచివాలయం 2 వద్ద పడిగాపులు కాస్తున్నారు, ఎంత సేపటికి తెరవకపోవడంతో ప్రజలు వెనుతిరిగి వెళుతున్నారు. వార్త దినపత్రికను సంప్రదించడం జరిగినది దీనిపై ఈఓపిఆర్డి వీరభద్రుడుని చరవాణి ద్వారా సమాచారం అడగగా సచివాలయం 1,2 ముద్దనూరు పంచాయతీ కార్యకలాపాలు సాగుతున్నాయని, ఈఓపిఆర్డి తెలిపారు. సోమవారం నాడు అక్కడ బోర్డును తొలగించి పంచాయితీ వారు కార్యాలయం మార్చినట్లు బోర్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## అయ్యప్ప స్వామి గుడికి భూమి పూజ

ముద్దనూరు,డిసెంబర్ 9,ప్రభాత వార్త:



స్థానిక ముద్దనూరు పట్టణంలోని కరెంటు సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న స్థలం నందు శనివారం అయ్యప్ప స్వామి భక్తులు అయ్యప్ప స్వామి గుడి పనులు ప్రారంభించి భూమి పూజ చేశారు. కడప జిల్లా నాయి బ్రాహ్మ అధ్యక్షుడు గుర్రప్ప మాట్లాడుతూ ముద్దనూరు మండలంలో అయప్ప స్వాములు పూజ చేసుకునేందుకు గుడి లేక పోవడంతో అయ్యప్ప స్వాములు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అయ్యప్ప స్వాము గుడి పనులను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నవజ్యోతి రెడ్డి,గురు స్వామి శ్రీని వాసులు, గురు స్వామి సుధాకర్, జగదీశ్వర్ రెడ్డి,అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## 10న చెన్నూరులో సామాజిక సాధికార బస్సు యాత్ర

కడప క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త



ఈనెల 10వ తేదీన పట్టణంలో సామాజిక సాధికార బస్సు యాత్ర జరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులకు ఎస్పీ సిద్ధార్థ కౌశల్ దిశా నిర్దేశం చేశారు. బహిరంగ సభ జరిగే చెన్నూరు పట్టణంలోని కొండపేట వంతెన వద్ద ఏర్పాటు చేయాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ ఎస్బీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, కడప రూరల్ సీఐ శంకర్ నాయక్, చెన్నూరు ఎస్సై చిన్న పెద్దయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వర వ్రత మహోత్సవం..

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం ఉప్పరపల్లె ఆశ్రమంలో శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వ్రత మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోవిందమాల భక్త బృందం పాల్గొన్నారు.

## నూతన ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

చాపాడు, నవంబర్ 9 ప్రభాతవార్త;

మండలపరిధిలోని అల్లాడుపల్లెలో వెలసిన శ్రీ వీరభద్రస్వామి దేవ స్థానమునకు నూతనంగా ధర్మకర్తల మండలి నియామకం కోసం దరఖాస్తు లను ఆహ్వానిస్తూన్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె,శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కర్నూల్ డివిజన్ ఉప కమీషనర్ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్నారు. ఆసక్తి గల వారు 20 రోజుల లోపల దరఖాస్తులను చేసుకోవాలన్నారు. వివరాల కోసం కార్యలయంలో సంప్రదించాలన్నారు.

## సేవకు ప్రశంసా పత్రం

కడప వైద్యవిభాగం, డిసెంబరు 9, ప్రభాతవార్త



గతంలో ఎయిడ్స్ అంటే ఎంతో భయపడే రోజుల్లో తన వంతుగా ఎయిడ్స్ వ్యాధిపై ప్రచారం చేస్తూ సేవలందిస్తున్న అబ్దుల్ రాయల్ కరీముల్లాను ఇటీవల జిల్లా మెడికల్ అధికారుల ఆధ్వర్యంలో సత్కరించి ప్రశంసా పత్రం అందజేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డా.తులసి రెడ్డి, నజీర్ అహ్మద్‌లు అబ్దుల్ రాయల్ కరీముల్లాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

– కడప తాలూకా సీఐ రాజా

కడప క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త

అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రజలు సహకరించా లని కడప తాలూకా సీఐ పి.రాజా అన్నారు. ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు జిల్లాలో శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఆయా గ్రామాల్లోనే గడిపి పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టి సమస్యలను తెలుసు కొని పరిష్కారమయ్యేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు కడప తాలూకా పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీఐ తమ సిబ్బందితో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల నిర్మూ లనకు కృషి చేయాలని ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. రౌడీషీటర్లు చెడు నడత కలిగిన వారి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కడపలో తల్లీ కుమారులు అదృశ్యం

కడప క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త



కడప నగరంలోని టుటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో సాదు చెంగన్న వీధిలో తన తల్లి షేక్ ముంతాజ్ బేగం వద్ద ఉంటున్న షేక్ ఫర్హత్ అంజుమ్(35) తన కుమారులు షేక్ అబ్దుల్లా (13), ఇబ్రహీం (11)లతో పాటు ఈనెల 8వ తేదీన మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని పోలీసులకు తల్లి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కడప టుటౌన్ పీఎస్ ఎస్సై సంజీవరాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫిర్యాదులో ముంతాజ్ బేగం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కడప నగరంలోని సాదుచెంగన్నవీధికి చెందిన షేక్ ఫర్హత్ అంజుమ్‌కు బెల్లంమండివీధిలో నివాసం ఉంటున్న షేక్ అల్తాఫ్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమారులు షేక్ అబ్దుల్లా, షేక్ ఇబ్రహీంలు సంతానం. భార్యభర్తలు మనస్పర్థలతో విడిపోయారు. ఈ క్రమంలో కుమార్తె తన ఇద్దరు కుమారులతో కలిసి తల్లి దగ్గరే ఉంటోంది. ఈనెల 8వ తేదీ మాసాపేటలో చదువుతున్న తన ఇద్దరు కుమారులను తీసుకువస్తానని వెళ్లి తిరిగి రాలేదని పోలీసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు సీఐ ఫోన్ నంబరు 9121100513, ఎస్సై 9121100517 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఆరోగ్య ఏపీ జగన్ సర్కార్ లక్ష్యం

కడప కార్పొరేషన్, డిసెంబరు 9, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక విద్యా, వ్యవసాయంతో పాటు వైద్యానికి పెద్దపీట వేసిందని ఏపీ వైసీపీ వైద్య విభాగం ఆరు జోన్ల ఇన్‌ఛార్జి డా.వారణాసి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని కొనియాడారు. ఆరోగ్య ఏపీగా తీర్చిదిద్దడమే జగన్ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. శనివారం కడప జిల్లా వైద్య విభాగం ఆధ్వర్యంలో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ వైఎస్ఆర్‌సీపీ వైద్య విభాగం ఆరు జోన్ల ఇన్‌ఛార్జి డా.వారణాసి ప్రతాప్‌రెడ్డి, వైద్య విభాగం కడప జిల్లా అధ్యక్షులు డా.ఐ.శివానాయక్‌లు మాట్లాడుతూ 2019లో ఏపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆరోగ్యశ్రీకి ప్రత్యేకంగా రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి రాష్ట్ర ప్రజలు ఆరోగ్యం గా ఉండాలని 5 కోట్ల మంది ఏపీ ప్రజల అభిమానాన్ని సీఎం జగన్ మోహన్‌రెడ్డి పొందారన్నారు. రాష్ట్రంలో నూతన మెడికల్ కాలేజీలు, విలేజ్ క్లినిక్‌లు, సచివా లయ వ్యవస్థ అదే విధంగా ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించారని కొనియా డారు. జిల్లా అధ్యక్షులు డా.శివానాయక్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా 108, 104, సురక్ష వాహనాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్యాన్ని వారి ఇంటి వద్దకే అందేలా చేసిన ఘనత కేవలం జగనన్నతోనే సాధ్యమైం దన్నారు. ఈనెల 25 నుంచి ప్రత్యేక కార్యక్రమాలు సచివాలయం పరిధిలో జరగ నుంద న్నారు. వీటి ద్వారా ఇప్పటికి కొంత మందికి అందని ఆరోగ్యశ్రీ కార్డులు అంద నున్నాయని తెలిపారు. ముఖ్యంగా మొదటి విడత జగనన్న ఆరోగ్య సురక్ష ఎలాగైతే ప్రజలు సద్వినియోగం చేసుకున్నారో అదే విధంగా రెండో విడత జగ నన్న ఆరోగ్య సురక్షను ఉపయోగించుకోవాలని కోరారు. త్వరలో కడప రిమ్స్‌లో మెంటల్ హాస్పిటల్ క్యాన్సర్ ఆసు పత్రి ఇతర అన్ని రకాల వైద్యం అందేలా ఏర్పాటు చేయనున్నారని వెల్లడించారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు డా.సతీష్ రెడ్డి, ఉపాధ్యక్షులు డా.పవన్‌రెడ్డి పాల్గొన్నారు.

## కుంభకోణాలకు నిలయం కాంగ్రెస్

కడప కార్పొరేషన్, డిసెంబరు 9, ప్రభాతవార్త



గత 3 రోజులుగా ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు, జార్ఖండ్‌లోని నివాసంలో ఒడిస్సాలోని మద్యానికి సంబంధించిన వ్యాపారాలు మీద నిర్వహించిన దాడులలో దాదాపు రూ.300 కోట్లకు పైగా నగదు రూపంలో దొరికిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు వీవీ చలపతి, పాలెం సురేష్‌రెడ్డిలు వెల్లడించారు. శనివారం కడప భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కుంభకోణాల పార్టీ అనేది ఆది నుంచి రుజువవుతూనే వస్తోందన్నారు. వారి సిద్ధాంతమే దోచుకోవ డం, దాచుకోవడ మని ఆరోపించారు. ఏదో విధంగా ప్రజలను మభ్యపెట్టడం ఆచరణకు సాధ్యం కానీ పథకాలను ప్రజలకు ఎరగా చూపించడం తద్వారా అధికారంలోకి వచ్చా రన్నారు. ఇప్పటి వరకు ఏ పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు జరగలేదని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా ఆరు పథకాలు అని చెప్పే అధికారాన్ని కేవసం చేసుకున్నారన్నారు. ఆచరణకు సాధ్యం కానీ పథకాలన్నీ అమలు ద్వారా రాష్ట్రం అధోగతి పాలవుతుందని బాధను వ్యక్తం చేశారు. ఎంపీ దీరజ్ సాహు లాంటి అవినీతిపరులను శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు బొమ్మన విజయ్, రాష్ట్ర నాయకులు పవన్‌కుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చ కార్యవర్గ సభ్యులు శివకృష్ణ పాల్గొన్నారు.

## నరసింహస్వామి ఆలయంలో కోటి దీపోత్సవం

గోపవరం,డిసెంబర్ 9 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి కార్తీక మాసం నాల్గవ శనివారం భక్తి శ్రద్ధలతో కోటి దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజా భిషేకాలను నిర్వహించారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు. ఈ ఆలయంలో వెలసిన శ్రీ నరసింహ స్వామిని దర్శించుకొంటున్న వారి సమస్యలు వెంటనే పరిష్కారం అవుతున్నాయి. ఆలయ పూజారి పెంచలయ్య అందించే ఉత్తమ సేవల పట్లా భక్తులు ఆనందో త్సాహాలను వ్యక్తం చేస్తోన్నారు.స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేసారు. గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విదంగా ఇక్కడ కోటి దీపోత్స వ కార్యక్రమం జరగడం పట్లా భక్తులు ఆనంధోత్సాహాలను వ్యక్తం చేస్తోన్నారు.

## రైల్వే ఫ్లైఓవర్ బ్రిడి పనులకు అనుమతులున్నాయి: వైసీపీ

కమలాపురం, డిసెంబర్ 9ప్రభాతవార్త:

స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నగర వైస్ ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, సాదిక్ మండల కన్వీనర్ ఉత్తమరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ సుబ్బారెడ్డి సంయుక్తగా మాట్లాడుతూ కమలాపురంలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జికి మంచి రోజు కాబట్టే శుక్రవారం ఎమ్మెల్యే భూమిపూజ కార్యక్రమం నిర్వహించారని, అందుకు సంబం దించి సివోటి అనుమతులు కూడా వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పుల్లారెడ్డి, మండల గృహ సారధుల అధ్యక్షుడు తురక పల్లె రాజ శేఖర్‌రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు గంగాధర్‌రెడ్డి, మాజీ డిసిఎంఎస్ వైస్ ఛైర్మెన్ లక్ష్మీనారాయణరెడ్డి నాగేష్, వైఎస్సార్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం ఎవరూ ఆపలేరు : టిడిపి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 9, ప్రభాతవార్త

కడప నగర ఉపాధ్యక్షులు, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ సీనియర్ తెదేపా నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, కడప నగర మాజీ నియోజకవర్గ అధ్యక్షుడు వి.ఎస్.అమీర్‌బాబు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డి, టీడీపీ నాయకులు దుర్గాప్రసాద్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి హాజరై మాట్లాడారు. వచ్చే 2024 ఎన్నికల్లో తెదేపా విజయాన్ని ఎవరూ ఆపలేరని ప్రజలు తెదేపాను గెలిపించేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అనాధశవానికి అంత్యక్రియలు

ప్రొద్దుటూరుఅర్బన్, డిశంబరు 09, ప్రభాతవార్త



పట్టణంలోని మేఐహెల్ప్‌యు పౌండేషన్ చేర్మేన్ లక్ష్మణ్‌రావుమోరే ఆధ్వర్యంలో శనివారం ఓ అనాధ శవానికి హిందూ సాంప్రదాయ బద్దంగా అంత్య క్రియలు నిర్వహించారు. వివరాలలోకి వెళ్ళితే యర్రగుంట్లకు రత్నమ్మ(77) అనేవృద్ధురాలు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించగా బంధువులు ఎవరు లేకపోవటంతో మేమున్నామంటూ మేఐహెల్ప్‌పౌండేషన్ వారు ముందు కొచ్చి దహనసంస్కారాలు నిర్వహించటంతో అందరు వారిని అభినందించారు. కార్యక్రమంలో బార్గవ్‌సాయి, సుమన్‌బాబు, శ్రీకాంత్ సుబాన్, వెంకటలక్షుమ్మ, పాల్గొన్నారు.

## సఫాయి కర్మచారులలకు శుద్ధివాహనములు మంజూరు

కడప డిసెంబర్ 9 ప్రభాత వార్త:



కడప జిల్లాలోని స్వచ్ఛత ఉద్యమి యోజన పథకములో భాగముగా కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేయుచున్న సఫాయి కర్మచారులకు వారి జీవనోపాధి కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు యస్.సి కార్పొరేషన్, కడప జిల్లాకు స్వచ్ఛత ఉద్యమి యోజన పథకము ద్వారా రూ.2.53 కోట్ల విలువ చేయు 8 మురుగునీటి శుద్ధి వాహనములను మంజూరు చేయడము జరిగినది. మంజూరు చేసిన వాహనములను ఉప ముఖ్యమంత్రి వర్యులు, ఎస్. బి. అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి వారి చేతుల మీదుగా ఈ రోజు అనగా శనివారం 9.12.2023వ తేదీన కడప జిల్లా పరిషత్ ఆవరణలో పంపిణీ చేయడం జరిగినది. ఒక్కొక్క మురుగునీటి శుద్ధి వాహనము విలువ రూ.31.67 లక్షలు. అందులో ప్రభుత్వము సబ్సిడీ - .15.06 5 రూ.16.60 లక్షలులోను రూ.16.60 లక్షలను లబ్ధిదారుడు వాయిదా రూపములో కార్యనిర్వాహక సంచాలకులు, యస్.సి కార్పొరేషన్, కడప జిల్లా వారికి కంతులు చెల్లించవలెను. మొత్తంగా లబ్ధిదారుడు 72 వాయిదాలలో ఈ మొత్తమును చెల్లించవలెను. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్, కార్యనిర్వాహక సంచాలకులు డాక్టర్ హెచి. వెంకట సుబ్బరావ్య, ఎస్సి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం. శ్రీని వాసులు నగర డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, కార్పొరేటర్ షేక్ మగమ్మద్ షఫీ, నాయకులు జమాల్ బాషా పాల్గొన్నారు.

## సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 9, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ పుట్టిన రోజును శనివారం కడపలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక లౌకిక సౌమ్యవాద పార్టీ అయిన కాంగ్రెస్ కు సోనియా గాంధీ 21 సంవత్సరాలుగా అధ్యక్షత వహించడం గర్వకారణమన్నారు. ఆమె కృషి వలనే ఐక్యరాజ్యసమితి మహాత్మ గాంధీ పుట్టిన రోజైన అక్టోబరు 2న అంతర్జాతీయ అహింసా దినంగా ప్రకటించిందన్నారు. ఈకార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పీసీసీ కార్యదర్శి చీకటి చార్లెస్, పత్తిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పఠాన్ మహ్మద్ అలీఖాన్, మల్లెం విజయభాస్కర్, జిల్లా మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు షేక్ గౌసియా, నాగరాణి, లావణ్య, గౌరీ, లోకేశ్వరి, మల్లికా బేగం, అబ్దుల్ రసూల్, మామిళ్ల బాబు, మామిళ్ల నరసింహులు, చెప్పలి పుల్లయ్య, నరసిం హారెడ్డి, అమీర్‌బాషా, సతీష్‌కుమార్, గోవర్ధన్, శివ పాల్గొన్నారు.

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు బీజేపీ సిద్ధం

బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు

ప్రొద్దుటూరు డిసెంబర్ 9,ప్రభాతవార్త




ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా అధికార పక్ష ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రతిపక్ష టీడీపీ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి అవినీతిపై చేస్తున్న వ్యాఖ్యలను కట్టిపెట్టి బహిరంగ చర్చకు సిద్ధమైతే ఏర్పాటు చేసేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికారపక్ష ప్రతిపక్ష నాయకులు అభివృద్ధి అవినీతిపై వ్యాఖ్యలు చేస్తు నాటకాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రొద్దుటూరు నడిబొడ్డులో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు పతిపక్ష నాయకులు మాజీ ఎమ్మెల్యే వరద ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి మల్లెల లింగారెడ్డి ప్రొద్దుటూరుకు జరిగాన అన్యాయాన్ని ప్రశ్నించలేదని విమర్శించారు. రాయచోటి జిల్లా కేంద్రాన్ని మదనపల్లికి తరలించడమా లేక రద్దు చేయడమా అనే దానిపై సర్వే జరుగుతుంద తెలిపారు ఈ వ్యవహారం అంతా తెలిసిన ఇప్పటికి ఎమ్మెల్యే రాచమల్లు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల సమయంలో 30 కోట్ల అప్పు ఉన్నాయని చెప్పిన ఎమ్మెల్యేకు 150 కోట్లు ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. గత 40 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిపై చర్చించేందుకు అధికార, ప్రతి పక్ష నాయకులు ముందుకు వస్తే బహిరంగ చర్చకు ఏర్పాటు చేసేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని సూచించారు సమావేశంలో బీజేపీ కో కన్వీనర్ గౌరీ శంకర్ జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు పాల్గొన్నారు.

## రాయలసీమ అభివృద్ధి కోసమే ఆర్‌సీపీ ఏర్పాటు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 9, ప్రభాతవార్త:

వెనకకు నెట్టివేయబడుతున్న రాయలసీమ అభివృద్ధి కోసమే ఆర్సీపీ ఆవిర్భవించిందని ఆర్సీపీ చింతకొమ్మదిన్నె మండలం కార్యదర్శి మదగలం ప్రసాద్ తెలిపారు. ఆర్‌సీపీ ఏడో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సి.కె.దిన్నె మండలం ఇందిరానగర్‌లోని పార్టీ జెండాను ఆయన ఆ ప్రాంత కార్యదర్శితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నుంచి రాయలసీమ అభివృద్ధే లక్ష్యంతో పని చేస్తోందన్నారు. స్థానికంగా మండలంలో కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను భూ కబ్జాదారుల చెర నుంచి కాపాడిన ఘనత ఆర్సీపీదే అన్నారు. గడిచిన కాలంలో ఆర్‌సీపీని ప్రజలు తమ సొంత పార్టీగా ఆదరించారని ప్రజా అవసరాల కోసం నిర్వహించిన పార్టీ కార్యక్రమాలలో విరివిగా పాల్గొని జయప్రదం చేశారని సంబంధిత అధికారులకు పోలీసులకు మీడియా మిత్రులకు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ తరుపున రెడ్ సెల్యూట్ తెలిపారు. కార్యక్రమంలో ముద్దల రవి, షడ్రక్, రామయ్య, రమణ, సుబ్బయ్య, బాషా పాల్గొన్నారు.

## గర్బవతులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రొద్దుటూరు అర్బన్,డిశంబరు09,ప్రభాతవార్త



పట్టణంలోని వైఎంఆర్ కాలని లో శనివారం ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్య క్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో గర్బవతులకు పరీక్షలు నిర్వహించి రక్తహీనత లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యురాలు గైనకాలజిస్టు అనూష తెలిపారు. కార్యక్రమంలో 39 మంది గర్బవతులను పరీక్షలు నిర్వహించి ప్రధానమంధ్రి మాతృత్వ వందన యోజన, జననీ సురక్ష యోజన, జననీ శిశుసురక్ష పథకాలు గురించి తెలియ జేశారు. కార్యక్రమంలో వైద్యులు హిమబిందు, కమ్యూనిటి ఆర్గనైజర్ సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరి,ఆశాలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3168 కేసులు పరిష్కారం

కడప లీగల్, డిసెంబరు 9, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన మెగా జాతీయ లోక్ అదాలత్‌లో 3168 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా న్యాయసేవాదికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి గీత, 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి దీనబాబు, బాబాఫక్రుద్దీన్, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రిన్సిపల్ సీనియర్ జడ్జీ కవిత పాల్గొన్నారు.

## ఆర్థికంగా చితికిన పేదలే తన వారసులు,బినామీలు

### ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు డిసెంబర్ 9 ప్రభాత వార్త:



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఆర్థికంగా చితికిన పేద కుటుంబాలే తన సంపాదనకు వారసులు, బినామీలని, ప్రతిరోజు పేద ప్రజలకు ట్యాక్స్ చెల్లిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్‌పర్సన్ చాంబర్‌లో వివిధ రకాలుగా పేదరికంలో మగ్గుతున్న కుటుం బాలకు మానవతా హృదయంతో ఆయన రెండు లక్షల 20 వేల రూపా యలు ఆర్థిక సహాయం చేసి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష టీడీపీ నాయకులు తన వ్యక్తిగత సంపాదన పై చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. తన సంపాదనకు వారసులైనా బినామీలైనా పేద ప్రజలేనని,ఆర్థికంగా చితికిన పేద కుటుంబాలకు రోజు రాను ట్యాక్సు చెల్లిస్తానని చెప్పుకొచ్చారు. నేడు మాబు హుస్సేన్‌కు ఫిజియోథెరపీ కోసం 20వేల రూపాయలు, హాజీజున్ అబ్బాయికి హైషుగర్ చికిత్సకు 50వేల రూపాయలు,షేక్ అయేషా అనారోగ్య దృష్ట్యా 50వేలు,షేక్ ఇస్మాయిల్ ఆటో డ్రైవర్ యాక్సిడెంట్ వల్ల కాలు ఆపరేషన్ చేయించుకొని ఇంటి అవసరాల కోసం 50 వేల రూపాయలు,ఏడో వార్డులో నుస్తున్న సురేఖ భర్త జైలుకుపోవడం వల్ల వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని తెలుసుకొని వారికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఎమ్మెల్యే నుండి ఆర్థిక సహాయం పొందినందుకు వారు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. తెలియ జేయడం జరిగినది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దిన్,కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి షేక్ కమాల్ భాష జిలాని భాష మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కొర్రపాడులో పోలీసులు పల్లెనిద్ర

రాజుపాళెం,డిశంబరు09,ప్రభాతవార్త



మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో శనివారం రాత్రి యస్ఐ రాజ గోపాల్ తన సిబ్బందితో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు చట్టం పైన అవగాహన, మన బాధ్యతలు, హక్కులు గురించి వివరించి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని తెలిపారు.జిల్లా యస్‌పి సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు గ్రామాలలో పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి చట్టంపైన అవగాహన కల్పించాలనే ఉదేశంతో ఈకార్యక్రమంను నిర్వ హిస్తున్నట్లు యస్ఐ తెలిపారు. దీంతో పాటు సజమాజంలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు, నేరాలు గురించి తెలిపి వాటికి ఎలాదూరంగా ఉండా లో తెలియ జేశారు.సైబర్‌నేరాలకు పాల్పడే వారు ఎలా మోసంచేస్తారో వివరించి నష్టం వాటిల్లే విదంగా మోసపోరాదని తెలిపారు.గ్రామంలో పోలీసునిఘా ఏర్పాటు చేసి నేరప్రవృత్తి ఉన్నవారిని,అనుమానితులపైన నిఘాఉంచుతామని యస్ఐ తెలిపారు. కార్యక్రమంలో ఏయస్ఐ సుబ్బారెడ్డి,పోలీసులు పాల్గొన్నారు.

## యన్‌జిఓ జాయింట్‌సెక్రటరీగా అశోక్‌కుమార్ ఎన్నిక

ప్రొద్దుటూరు అర్బన్,డిశంబరు09,ప్రభాతవార్త




పట్టణంలో యన్‌జిఓ కార్యాలయంలో శనివారం జాయింట్ సెక్రటరీగా రెవిన్యూశాఖలోపనిచేస్తున్న రాజుపాళెం మండలంలోని కొర్రపాడు విఆర్ఓ అశోక్ కుమార్‌ను యన్‌జిఓ అధ్యక్షులు రఘు రామిరెడ్డి అధ్యక్షతన సంఘం ఎగ్జికూటివ్ సమావేశంలో ఏకపక్షంగా ఎన్నుకోవటం జరిగినది. ఎన్నికల అధికారిగా నిత్య పూజయ్య,పర్యవేక్షకుడిగా జిల్లా కార్యదర్శి రవికుమార్,జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు తాలుకా కార్యదర్శి రామ సుబ్బయ్య, సహఅధ్యక్షులు సదాశివ, కోశాధికారి ప్రమీల,ఉపాధ్యక్షులు జయంతికుమారి మధు నాగరాజు పలువురు పాల్గొన్నారు. ఈసందర్బంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం మనకు రావాలసిన బకాయిలను అందిస్తుందని ఆశాభావంను వ్యక్తపరిచారు.

## అన్నదానంతోనే తనకు ఆత్మసంతృప్తి

సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్



ప్రొద్దుటూరు డిసెంబర్ 9,ప్రభాతవార్త

ప్రతి పేదవానికి కడుపునిండా భోజనం పెట్టినప్పుడే ప్రతి మనిషి సంతృప్తి వ్యక్తం చేస్తారని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కరోనా సమయంలో స్థానిక డిఎస్పి లోసారి సుధాకర్ విజ్ఞప్తి మేరకు అన్నదానం చేసేందుకు ముందుకు వచ్చాను అన్నారు కానీ క్షేత్రస్థాయిలో పేదవాడి ఆకలి చూసి చలించిపోయానని తెలిపారు. తక్షణమే ఒక కూడలి ఏర్పాటు చేసుకొని అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించానన్నారు.అన్నదాన కార్యక్రమాల ద్వారా పేదవాడికి కడుపునిండా భోజనం పెట్టేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు అప్పటి నుండి 40 కేజీల బియ్యంతో 250 మందికి అన్నదానం ప్రారంభించానని నేడు 100 కేజీలతో దాదాపు 800 మందికి భోజన సదు పాయం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పౌర్ణమి రోజున అమ్మవారి ఆలయం దగ్గర అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమం విజయ వంతంగా కొనసాగేందుకు సహకరిస్తున్న మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాప యాదవ్ నల్లం రవిశంకర్ సీతంపల్లి రమణ చంద్రబాబు బోడెం ప్రసాద్ శివ యేసునాథరెడ్డి జయచంద్ర ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ఉత్తమం




కమలాపురం, డిసెంబర్ 9ప్రభాతవార్త:

లోక్ అదాలత్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి లావణ్య మాట్లాడుతూ పెండింగ్ కేసులను దాదాపు 300పైన సివిల్, బ్యాంకు ఇతర సంబంధిత కేసులను రాజీమార్గంలోనే పరిష్కరించడం ఉత్తమమైన పని అన్నారు.

## వర్షానికి తడిసిన తహసీల్దారు కార్యాలయ రికార్డులు



తంబళ్లపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో గత 4 రోజులుగా కురిసిన వర్షానికి తంబళ్లపల్లె తహసీల్దారు కార్యాలయం పూర్తిగా తడిసి రికార్డులు పనికిరాకుండా పోయే దుస్థితి నెలకొంది. ఈ కార్యాలయం నాలుగు దశాబ్దాలు క్రితం నిర్మించినది కావడంతో శిథిలావస్థకు చేరుయిందది. కార్యాలయంలోని గదులలో పై పెచ్చులు ఊడి వర్షపు నీరుతో నీటితో నీటి మడుగులా తయూరవుతున్నాయి. పలుమార్లు గదులలోని సిమెంటు పెలకలు ఊడి అధికారుల మీద పడిన సంఘటనలున్నాయి. కార్యాలయంలో పని చేయడానికి సిబ్బంది జంకుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తహసీల్దారు కార్యాలయం నిర్మాణానికి కృషి చేయాల్సి ఉంది.

## మెగా లోక్అదాలత్‌లో 395 కేసులు పరిష్కారం



తంబళ్లపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె సివిల్ జడ్జీ కోర్టులో శనివారం జరిగిన మెగా లోక్అదాలత్‌లో మొత్తం 395 కేసులు పరిష్కారమై రూ.46,59987 రికవరీ అయినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. ఉదయం జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో మేజిస్ట్రేట్ మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఉమర్ ఫరూక్ అధ్యక్షతన జరిగిన మెగా లోక్ అదాలత్‌లో 395 కేసులు రాజీ మార్గంలో పరిష్కారం అయ్యాయి. ఇందులో క్రిమినల్ కేసులు 25, సివిల్ 4, సీసీ అడ్మిషన్లు 19, ఎన్‌టీసీ (పెట్టి కేసులు) 312, ఎస్ఈబీ కేసులు 35 కలిపి 395 కేసులు అందులో రూ.45,59,987 రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ లోక్అదాలత్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగమల్‌రెడ్డి అడ్వకేట్లు గఫార్, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ వరి రైతులను తక్షణం ఆదుకోవాలి

టిడిపి పార్లమెంటరీ నాయకులు ఆర్‌జె.వెంకటేష్



మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరిపంట రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. శనివారం రూరల్ మండలంలోని రామాచార్లపల్లె వద్ద ఆయన నాయకులతో కలసి వరిపంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరి దెబ్బతిన్న రైతులకు మనోధైర్యం చెప్పారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రూరల్ మండలంలో సుమారు 500ఎకరాల్లో వరిపంట దెబ్బతిందన్నారు. వ్యవసాయ అధికారులు పంటనష్టాన్ని అంచనా వేసి పరిహారాన్ని రైతులకు అందజేయాలన్నారు. ముఖ్యమంత్రి పంటనష్టంపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం హేయమైనచర్యగా ఉందన్నారు. ఎకరాకు రూ.20వేల చొప్పున పరిహారం ఇచ్చి ఇన్‌పుట్ సబ్సిడీని కూడా మంజూరు చేయాలన్నారు. గత టిడిపి ప్రభుత్వం రైతులకు విపత్తులో ఎంతో సాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాటకొండ మధుబాబు, నవీన్‌చౌదరి, రాజన్న, రెడ్డప్ప, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్




మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

ఆటో కార్మికులకు ఈపిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. కర్నూల్‌లో జరిగిన ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ రాయలసీమ జిల్లాల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణాలు, నగరాల్లో, గ్రామాల్లో ఆటో రంగం వ్యాప్తి చెందందని లక్షలాది మంది ఆటో కుటుంబాలు ఆటో రంగాన్ని నమ్ముకొని జీవిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో రంగాన్ని నిర్వర్యం చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్ల ఓట్లు దండుకొంటున్నారే తప్పా వీరి అభివృద్ధికి ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి తక్షణం ఆదుకోవాలన్నారు. ఆటోలు నిలపడానికి నగర, గ్రామీణ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు కేటాయించాలన్నారు.

## వద్ధాశ్రమానికి రూ.5వేలు వితరణ చేసిన రామమూర్తి దంపతులు

పీలేరు, డిసెంబరు 09 ప్రభాతవార్త:



తెదేపా అనుబంధ సంఘం రాష్ట్ర బీసీసంఘం కార్యదర్శి పురం రామమూర్తి మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డెమ్మ దంపతుల మనువడు విష్ణుచక్రవర్తి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని కొత్తపేటలో ఉండు శ్రీలక్ష్మీ వద్ధాశ్రమంకు అనాధలైన వద్దులకు అన్నదానం కోసం రూ.5వేలు అందజేశారు. వద్దులకు రొట్టె, పళ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఆశ్రమ నిర్వాహ కురాలు లక్ష్మీ మాట్లాడుతూ అనాధలైన వద్దులకు సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. విష్ణుచక్రవర్తికి పుట్టినరోజు శుభాకంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామమూర్తి, రెడ్డెమ్మ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గడప గడపలోని సమస్యలను పరిష్కరించండి

మండలమీట్‌లో ఎంపిపి రెడ్డమ్మ



మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

మండలంలో ఇటీవల ఎమ్మెల్యే నవాజ్‌బాషా నిర్వహించిన గడప గడప కార్యక్రమంలో ప్రజలు విన్నవించిన ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపిపి రెడ్డమ్మ వెలుగు చంద్ర తెలిపారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు విన్నవించిన సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా హౌసింగ్ కాలనీల్లో ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా ఎక్కువుగా ఉందని ఎక్సైజ్ అధికారులు నామమాత్రం కూడా దాడులు చేయడం లేదంటూ సిటిఎం సర్పంచ్ ఆనంద పార్థసారధి అధికారుల దృష్టికి తెచ్చారు. నాటుసారాను అరికడితే గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షించవచ్చునన్నారు. ప్రభుత్వ పథకాల వేగవంతానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మండలమీట్‌లో ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టికి తెచ్చిన సమస్యలు కూడా పరిష్కరించాలని ఎంపిపి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్, వైస్ ఎంపిపిలు తాజ్‌బేగం, వెంకటరమణ, సర్పంచ్‌లు శరత్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు దండుక్రిష్ణారెడ్డి, ఎంఈఓప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిలు, శాఖలఅధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

మహిళలకు నాయకులచే చీరలు పంపిణీ



మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ సోనియాగాంధీ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. 2024ఎన్నికల్లో ఆమె ఆధ్వర్యంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కర్నాటక, తెలంగాణ తరహాలో ఆంధ్ర రాష్ట్రంలో కూడా కాంగ్రెస్‌ను ఆదరించి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలు అన్ని విధాల లబ్దిపొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, డాక్టర్ ఎస్‌కె.బాషా మహమ్మద్‌అలీ, శరత్‌కుమార్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డి, భక్షు, సయ్యద్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన టమోటా ధరలు

ఆందోళనలో రైతులు



మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

టమోటా ధరలు తుఫాన్ ప్రభావంతో గత నాలుగు రోజులుగా తగ్గుముఖం పట్టాయి. శనివారం నీరుగట్టువారిపల్లెలోని టమోటా మార్కెట్‌యార్డులో రెండవ రకం పదికిలోల టమోటా రూ.10నుంచి 15లు ధర పలికింది. మొదటి రకం రూ.18నుంచి 20ల వరకు ధర పలికింది. 206 మెట్రిక్ టన్నుల టమోటాలు మార్కెట్‌కు వచ్చాయి. వర్షం వల్ల టమోటాకు ధరలు తగ్గాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. అంతేకాకుండా బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడం వల్ల ధరలు తగ్గాయంటున్నారు. వారం రోజుల క్రితం కిలోరూ.25నుంచి 30ల వరకు ధర పలకింది. అలాంటిది తుఫాన్ వల్ల ధరలు తగ్గడంతో టమోటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తుఫాన్ కింద టమోటా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## తెదేపా అధికారంలోకి రాగానే యువతకు 20లక్షల ఉద్యోగాలు

ఎలక్ట్రానిక్ తయారీహబ్‌గా ఉమ్మడి చిత్తూరు జిల్లా

తెదేపా జాతీయనేత నల్లారి



పీలేరు, డిసెంబరు 09 ప్రభాతవార్త:

తెదేపా అధికారంలోకి రాగానే వచ్చే ఐదేళ్లలో నిరుద్యోగులు, యువతీయువకులకు ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ఉద్యోగం వచ్చేంతవరకు ప్రతి నెల 3వేల రూపాయలు నిరుద్యోగభతి కల్పించడమే చంద్రబాబు లక్ష్యమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్, సాయిబాబా ఆలయం, ముత్తురాశివీధి, బీవీ.రెడ్డినగర్, వేణుమహల్ వీధి, శంకరాపురం వీదులలో ఇంటింటా తిరిగి తెదేపా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. విద్యార్ధులకు విద్యనందిస్తూ యువతీయువకులు సంక్షేమానికి పెద్దపీట వేసి భవిష్యత్తు నిర్మించడం కోసం తెదేపా కసరత్తు చేస్తుందన్నారు. తెదేపా హయాంలో తెచ్చిన ఎన్నో ఎలక్ట్రానిక్ పరిశ్రమలు పనిచేస్తున్నాయని యువత దష్టిలో ఉంచుకుని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఎలక్ట్రానిక్ తయారీ హబ్‌గా తీర్చిదిద్దాలని యువగళం పాదయాత్రలో భాగంగా కడపలో నిర్వహించిన మిషన్ రాయలసీమ కార్యక్రమంలో యువనేత నారా లోకేష్ ప్రకటించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు లేక తప్పుదోవ పడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని కళ్ల ఉండి చూడలేని అసమర్థత ప్రభుత్వాన్ని గద్దెదింపాలని యువతకు పిలుపునిచ్చారు. సాయిబాబా ఆలయంలో కిశోర్‌కుమార్‌రెడ్డి పేరిట ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకం, అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో తెదేపా , జనసేన నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని అయ్యప్పస్వామి భక్తుడు నారాయణ మృతి

పీలేరు, డిసెంబరు 09 ప్రభాతవార్త:



పీలేరు– కలకడ మార్గంలోని జాతీయ రహదారిలో రాయలవారిపల్లె వద్ద లారీ ఢీకొని అయ్యప్పస్వామి భక్తుడు మతిచెందాడు, పోలీసుల కథనం మేరకు వివరాలు మన్యం జిల్లా పార్వతీపురంకు చెందిన నారాయణ(60) ఇరుముడి కట్టుకుని శబరిమలకు వెళుతూ మార్గమధ్యంలో రాయలవారిపల్లె వద్ద బస్సు ఆపి రోడ్డు దాటుతుండగా రాయచోటి వైపు నుంచి లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈప్రమాదంలో ఆయ్యప్పస్వామి భక్తులు అక్కడికక్కడే మృతిచెందాడు.

## ప్రజాస్వామిక పరిపాలన కావాలంటే నల్లారి కుటుంబం అండ కావాలి

సర్పంచి రెడ్డిరామ్



కలికిరి, డిసెంబరు 09 ప్రభాతవార్త :

రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజాస్వామ్యంతో ప్రజలకు కావాల్సిన హక్కులు పొందాలంటే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని తెదేపా అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని మర్రికుంటపల్లె సర్పంచి అమ్మటి రెడ్డిరామ్ అన్నారు.

– నల్లారికి నమ్మిన బంటు రెడ్డిరామ్ :

గత 30 సంవత్సరాలుగా నల్లారి కుటుంబంతో అన్ని విధాల తోడుగా ఉంటూ వారి అభిమానంతో ఆదరణతో అంచెలంచెలుగా ఎదుగుతూ గ్రామంలో ఉన్న పార్టీలకు అతీతంగా ప్రజలకు కావాల్సిన అనేక రకాల సమస్యలతో పోరాటం చేయడమే కాకుండా ఉన్న సమస్యలను నల్లారి కుటుంబంలోని పలు రకాల పదవులలో ఉన్న మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి, మాజీ ఎంపీపీ నల్లారి ఆనందరెడ్డి, దివంగత నేత నల్లారి హరినాదరెడ్డి, మాజీ సర్పంచి లక్ష్మీకరరెడ్డికి ముఖ్యంగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అనుచరుడిగా ముద్రవేసుకుంటూ గ్రామంలో సమస్యలను వివిధ రకాల ప్రభుత్వ పథకాలను వారికి తెలియజేయడమే కాకుండా వాటిని అమలు పరిచేందుకు కషిచేసిన ఫలితంగానే గత ఎన్నికలలో మర్రికుంటపల్లె సర్పంచిగా తెదేపా అభ్యర్థిగా అవకాశం కల్పించడంతో రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నా కూడా నల్లారి అబిమానం, అండదండలతో మర్రికుంటపల్లె సర్పంచిగా మెజారిటీతో గెలుపొంది ఇప్పటికి నిస్వార్థంగా పార్టీలకు అతీతంగా సేవ చేయడం హర్షించదగ్గ విషయమని పలువురు ఎంపీటీసీలు, సర్పంచిలు, రెడ్డిరామ్‌ను కొనియాడటం చూస్తే నల్లారి కుటుంబానికి నమ్మిన బంటుగా ఆయన ఉండటం శుభపరిణామమని పలువురు అన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 166 కేసులు పరిష్కారం



పీలేరు, డిసెంబరు 09 ప్రభాతవార్త:

స్థానిక కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 166 కేసులు పరిష్కారమైనట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. లోక్అదాలత్ నిర్వహణ కోసం రెండు బెంచీలు ఏర్పాటుచేశారు. మొదటి బెంచ్‌కు 8వ అదనపు జిల్లా జడ్జి సుంకర శ్రీదేవి, రెండవ బెంచ్‌కు పీలేరు సీనియర్ సివిల్ జడ్జి కె.రవి ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా వ్యవహరించారు. ఈలోక్ అదాలత్‌లో మోటార్ వాహన కేసులు, సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, కుటంబ తగాదాల కేసులు పరిష్కరించి కక్షిదారుల నుంచి రూ.5,23,97,450లు పరిష్కారం చేశారు. జాతీయ లోక్ అదాలత్‌కు సభ్యులుగా న్యాయవాధులు సి.నాగరాజ, న్యాయవాధుల సంఘం అధ్యక్షులు ఎస్ఎండీ అన్సారీ, ఇతర న్యాయవాధులు, బ్యాంకు అధికారులు, ఇన్సూరెన్సు అధికారులు, పోలీసు అధికారులు కక్షిదారులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం గరీబ్ కల్యాణ్ యోజన

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్



వేంపల్లి,డిసెంబర్ 9 ప్రభాతవార్త

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం కింద పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యం వరంలాంటిదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ తో కలిసి రేషన్ ఇచ్చే వాహనాలకు మోడీ బొమ్మను అతికించారు అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.పేద ప్రజలు పట్ల చిత్తశుద్ధితో బీజేపీ కేంద్ర గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాన్ని మరో 5 ఏళ్ల వరకు పొడిగించడం శుభపరిణామన్నారు.కరోనా సమయంలో ప్రధాని నరేంద్రమోడీ ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు.దీంతో దేశంలోని 80 కోట్ల ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. అలాగే ఉచితంగా కరోనా వ్యాక్సిన్ కుడా అందించారన్నారు.అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు,ట్రిపుల్ తలాక్ 370 ఆర్టికల్ రద్దు లాంటి సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రధాని మోడీ అలుపెరుగని సేవలు చేస్తున్నారన్నారు.ముద్రయోజన,బేటి పడావో–బేటి బచావో,సుకన్య సమృద్ధియోజన,కిసాన్ సమాన్ నిధి,పిఎం ఆవాస్ యోజన,జల్ జీవన్ మిషన్,ఆయుష్మాన్ భారత తదితర 306 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు అంతేకాకుండా స్మార్ట్ సిటీ కింద రాష్ట్రంలోని కాకినాడ, తిరుపతి,అమరావతి,విశాఖపట్నం లను గుర్తించి కేంద్ర నిధులతో అభివృద్ధి చేపట్టడం జరుగుతోందన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తు..అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను అగ్రస్థానంలో నిలిచేందుకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుష్మా,సునీల్,ప్రసాద్ రెడ్డి,దొంతు సుమన్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు పవన్ కుమార్,మాదా లోకేష్,సురేంద్ర సాయి,మునగల చెంద్ర షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లె పంచాయతీలో కిశోర్‌కుమార్‌రెడ్డి సుడిగాలి పర్యటన



కలికిరి, డిసెంబరు 9, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో వనివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. పంచాయతీలోని కొత్త హరిజనవాడ, గాజులపల్లె కురవపల్లె, నడింపల్లె, తనుకువారిపల్లి, మాదిగపల్లె, పెద్దపల్లె గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ రాబోయే ఎన్నికల్లో తెదేపాని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పీలేరు నియోజకవర్గంలో తెదేపా అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని గ్రామస్థులను కిశోర్‌కుమార్‌రెడ్డి కోరారు. తమ గ్రామాలకు తమ నాయకుడు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి విచ్చేస్తున్నాడు. అని తెలియడంతో తెదేపా నాయకులు, కార్యకర్తలు కిశోర్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. డప్పులు వాయిస్తూ టపాసులు పేల్చి పూలమాలలతో సన్మానించారు. మహిళలు మంగళహారతులు పట్టి దీవించారు. ఈ సందర్భంగా కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మర్రికుంటపల్లె పంచాయతీని మరింతగా అభివృద్ధి చేస్తానని గ్రామస్థులకు మామీ ఇచ్చారు. పంచాయతీకి విచ్చేసిన కిశోర్‌కుమార్‌రెడ్డికి స్థానిక సర్పంచ్ అమ్మిటి రెడ్డిరామ్ తెదేపా నాయకులు, ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, సీనియర్ నాయకులు ఎం.ఆనంద్‌రెడ్డి, యస్.భద్రయ్య, యర్రంరెడ్డి, కె.సహదేవరెడ్డి, వెంకట నారాయణరెడ్డి, బి.జనార్ధన్‌గౌడ్, వాటర్‌షెడ్ రవి, వసనూరి చిన్నరెడ్డయ్య, కలికిరి మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు మున్వర్ అలీ, సురేష్‌కుమార్‌రెడ్డి, ఎంఆర్.భద్రయ్య, వెంకటపతి, చిన్నరెడ్డయ్య, శంకరయ్య, శ్రీనివాసులు, యువ నాయకులు మహేష్, కలికిరి ఎండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్‌కుమార్, పీలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్వీశ్వర్, కలికిరి టీడీపీ నాయకులు హరి, కార్యకర్తలు కొట్టాల చల్లయ్య, ఒంబాల రెడ్డయ్య, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా దుబ్బ శ్రీకాంత్ నియామకం



పీలేరు, డిసెంబరు 09 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ పీలేరు మండలాధ్యక్షులుగా దుబ్బా శ్రీకాంత్‌ను నియమించినట్లు అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లాబక్షు శనివారం ప్రకటించారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మండలాధ్యక్షులుగా నన్ను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రరాజు, నియోజకవర్గం ఇన్‌చార్జి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతమ్ , జిల్లా అధ్యక్షులు అల్లాబక్షు, తంభళ్లపల్లె నియోజకవర్గ కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గం కన్వీనర్ రెడ్డిసాహెబ్‌లకు తదితర పార్టీ పెద్దలందరికి నాయొక్క దన్యవాదాలు, నామీద నమ్మకంతో నాకు ఈపదవి ఇచ్చినందుకు నాశాయశక్తులా పార్టీ అభివద్ధికి కషిచేస్తానని శ్రీకాంత్ తెలిపారు.

## ఆర్ధిక సామాజిక స్థాపనకే సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలకడ, డిసెంబరు 09 ప్రభాతవార్త:



ఆర్థిక అసమానత్వం సాధించడానికి రాష్ట్ర సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేశారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా దేవలపల్లె రాతిగుంటపల్లె పంచాయతీలలో ఇంటింటికి తిరిగి విస్తతంగా పర్యటించి సంక్షేమ పథకాలు లబ్దిని వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర సీఎం ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి రవికుమార్, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, శంకర్‌నాయుడు, రెడ్డెప్పనాయుడు, వెంకటరమణారెడ్డి , దొరస్వామి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణం అభివద్దికి నిధులు మంజూరుకు వినతి



పీలేరు, డిసెంబరు 09 ప్రభాతవార్త:

రాష్ట్ర పంచాయతీరాజ్, అటవీ శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సర్పంచి జీనత్ షఫీ తిరుపతిలోని మంత్రి స్వగహంలో శనివారం కలిసి పీలేరు పట్టణ అభివద్ది సంక్షేమం పరంగా ముందుకు తీసుకెళ్లడానికి, పట్టణ అభివద్దికి నిదులు మంజూరు చేయాలని పలు సమస్యలపై మంత్రి దష్టికి తీసుకెళ్లారు, మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో పంచాయతీ అభివద్ధికి మరింత సహకరిస్తానన్నారు.

## విద్యార్ధులకు క్రమశిక్షణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

కలకడ, డిసెంబరు 09 ప్రభాతవార్త:

విద్యార్థులు క్రమశిక్షణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీ ఎమ్మార్పీయస్ రాయలసీమ జోన్ ఇన్‌చార్జి దర్బార్ బాషా అన్నారు. శనివారం స్థానిక కస్తూరిబాగాంధీ పాఠశాలలో విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ వస్తువుల నాణ్యతను బట్టి కొనుగోలు చేయాలని కాలం చెల్లిన వస్తువులను కొనుగోలు చేయరాదని వినియోగదారుల అవసరమైనవి స్వేచ్ఛగా కొనుగోలు చేయాలన్నారు. ఎస్ఓ అనిత మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని వ్యక్తి గత పరిసరాలు పరిశుభ్రతను పాటించాలని బాలికలకు సూచించారు. ఆశాఖ నాయకులు నాగరాజ, మనీ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### యువనేత రితేష్‌రెడ్డి



బద్వేలు, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని మాట ఇచ్చి తప్పడమే కాకుండా పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మూడవ రోజు పాద యాత్రలో భాగంగా చింతలపల్లెనుంచి, పిడుగుపల్లె, ఓబుళాపురం, పిట్టికుంట, చెన్నారెడ్డి పల్లె కాశినాయన మండలం ఉప్పలూరు గ్రామాల మీదుగా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా రితేష్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు అనేక సమ స్యలతో సతమతమవుతున్నారని అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలు పరిష్కరించలేక పోయారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామాలలో సరైన రహదారులు లేక ఇబ్బందు లు పడుతున్నారని, వర్షాలు పడినపుడల్లా ప్రజలు సతమతమవుతున్నారని, చెరువులో నీరు ఉన్నా రైతులు పంట సాగించలేని పరిస్థితులో ఉన్నారన్నారు. చెరువుల నుంచి కాలువలకు నీరు రాకపోవడంతో పంటలు పండించలేక రైతులు భూములు బీడుగా మారుస్తున్నారన్నారు. పెట్టిన పెట్టు బడికి గిట్టుబాటు పంటలు సాగుచేయలేక రైతులు పట్టణాలకు వలసపోతున్నారన్నారు. ప్రభుత్వం లబ్ధికోసం ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇబ్బందులు తలెత్తడమే కాకుండా వారి పెత్తనంప్రజలపై ఎక్కువైందన్నారు. ఎక్కడకు వెళ్లినా ప్రజలు తండోపతండాలుగా వచ్చి సమస్యలను వివరిస్తున్నారన్నారు. అంతేకాకుం డా నియోజకవర్గ నాయకులు కూడా సమస్యలపై దష్టిపెట్టడం లేదని, స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారన్నారు. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రోశన్న, రాంబాబు, ఝాన్సీ, మండల నాయకులు వెంకటరామిరెడ్డి, రంతు, దుగ్గిరెడ్డి, సుబ్బారెడ్డి, అశోక్‌కుమార్, అమర్‌నాథ్‌రెడ్డి, చెన్నారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

### గ్రామోత్సవం వెంట అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

### పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చిన అయ్యప్పస్వామి



బద్వేలు అర్బన్ ,డిసెంబర్9 ప్రభాతవార్త :

పట్టణంలోని షిరిడిసాయినాథ ఆలయం ఎదురుగా వెలసిన శ్రీశ్రీశ్రీ అయ్య ప్పస్వామి దేవాలయ సన్నిధి ఆధ్వర్యంలో శనివారం గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, రిటైర్డ్ ఆర్‌అండ్‌బి సీఈ భూమిరెడ్డి రాజగోపా ల్‌రెడ్డి ఆధ్వర్యంలో నవమ గ్రామోత్సవం భక్తులకు కన్నువిందు కలిగేలా చేపట్టా రు. ఉదయం నుంచి వైభవంగా పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం పురవీధుల గుండా అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహించారు. గురు స్వాము లు బొమ్ము వీరనారాయణరెడ్డి, తుమ్మిశెట్టి వెంకసుబ్బయ్య, రామసుబ్బారెడ్డి, ఎస్. వెంకటసుబ్బయ్య, చలమల వెంకటసుబ్బారెడ్డి వారి ఆధ్వర్యంలో ఈ వార్షిక మహోత్సవగ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, మరియు బక్తులు పాల్గొని స్వామివెంట నిర్వహించిన నృత్య కార్య క్రమాలను తిల కించారు. ఎన్‌జీవో కాలనీ నుండి నాలుగురోడ్ల కూడలిమీదుగా నెల్లూరు రోడ్డులో ని అయ్యప్పస్వామి గుడి వరకు అగ్రహారం మీదుగా నాగులకట్ట చెరువు, ఆంజనే య స్వామి గుడి, మైదుకూరు రోడ్డు రామాలయ స్వామి మీదుగా దత్తసాయిబా బా ఆలయం ఆలయంలోని అయ్యప్పస్వామి గుడి వరకు ఈ కార్యక్రమం చేపట్టా రు. ఈ కార్యక్రమంలో బోవిళ్ల యానాదిరెడ్డి, గంగసాని వేణుగోపాల్‌రెడ్డి, రాధాక్రి ష్ణారెడ్డి, తుమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, కాంట్రాక్టర్ రాజారెడ్డి, చిన్నపరెడ్డి, ఆర్ అండ్‌బి డాక్టర్ వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, పొట్టి సుబ్బారెడ్డి, కామిరెడ్డి సుధాకర్‌రెడ్డిలతో పాటు పలవురు అయ్యప్పస్వామి భక్త

## జగన్ పాలనలో సమన్యాయం



కడప కార్పొరేషన్, డిసెంబరు 9, ప్రభాతవార్త:

కడప వైసీపీ జిల్లా కార్యాలయంలో వైఎస్‌ఆర్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.విఐడ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం కమలా పురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నరేన్ రామాంజనేయులరెడ్డిలు సామా జిక సాధికార బస్సు యాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందని కొనియాడారు. నామినేషన్ పనులు, నామినేషన్ పదవులలో 50% రిజర్వేషన్ ఇచ్చిన ఘనత సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. కమలాపురం నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్రకు పెద్ద ఎత్తున తరలిరా వాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్యాంసన్, సీహెచ్ సునీల్, జ్యోతి, లక్ష్మీనారాయణ, అనిల్, రాహుల్, వంశీ, అరుణ్, రాఘవ, ప్రవీణ్, విగ్నేష్, కార్తీక్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ డిమాండ్లు నెరవేర్చకపోతే 12 నుంచి సమ్మెబాట

### – సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె అంగన్‌వాడీ వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు పిలుపునివ్వడంతో అధికారులు ఈనెల 11న చర్చలకు ఆహ్వానించారని ఈ చర్చల్లో డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించకపోతే సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు పేర్కొన్నారు. శనివారం స్థానిక లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రామాంజులు మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా రూ.వెయ్యి ఇస్తామన్న జగన్ నేడు నోరు మెదపలేదన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించాలని హెచ్చరించారు. న్యాయమైన డిమాండ్ల సాధనకై జరుగుతున్న సమ్మెకు రాజమార్గం ప్రజా సంఘాలు వ్యాపారులు, ప్రజా తంత్ర అభ్యుదయ వాదులు కలిసి మద్దతు కోరతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకురాలు సుకుమారి, ఓబులమ్మ, బీసీ రెడ్డమ్మ, ప్రభావతమ్మ, ఇరగమ్మ, నాగమణి, రుక్మిణమ్మ, రేష్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రూ.18కోట్లతో కేసీ ఆయకట్టు రోడ్లకు మహర్దశ



దువ్వూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త:

మైదుకూరు నియోజకవర్గంలోని కేసీ కాలువ ఆయకట్టు పరిధిలో ఉన్న ఆయకట్టు రోడ్లకు, ప్రధాన కాలువకు మహర్దశ చేకూరింది. ఇటీవల ప్రభుత్వం రూ.18కోట్లతో టెండర్లు పిలిచి అగ్రిమెంటు పూర్తి కావడంతో కాంట్రాక్టర్లు రోడ్ల పనులు మొదలుపెట్టారు. దువ్వూరు పరిధిలో కేసీ కాలువకు సంబంధించి ఆయ కట్టు రోడ్లు ప్రధాన కాలువకు రూ.4కోట్లు నిధులు మంజూరయ్యాయి. చాగలమ ర్రి, దువ్వూరు, ఖాజీపేట, చాపాడు మండలాల్లో ఉన్న కేసీ ఆయకట్టు రోడ్లకు రూ.18 కోట్లు మేర పనులు జరుగుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం జరుగుతున్న పనులు నాణ్యంగా ప్రతిపాదనలు చేయడంతో నాణ్యంగా ఉంటాయ ని భావిస్తున్నారు. దువ్వూరు మండల పరిధిలో ఎడమడక నుంచి భీమునిపాడు వరకు ప్రధాన కాలువ వెంబడి గ్రావెల్ పనులు చేపట్టారు. అలాగే నేలటూరు, ఎర్రబల్లె బ్రాంచ్ కెనాల్, బుక్కాయపల్లె, టు కేసీ కాలువ, అన్నపుసాత్రపుపల్లె, రేపల్లె ఆయకట్టు రోడ్డు ఎర్రబల్లె, గుడిపాడు రోడ్డు, జిల్లెళ్ల నుంచి పెద్దజొన్నవరం ఆయకట్టు వరకు దువ్వూరులోని గంగమ్మ దేవాలయం నుంచి నేలటూరు వెళ్లే రోడ్డు వేసేందుకు సిద్ధం చేస్తున్నారు. ముందుగా కంకర వేసి అనంతరం గ్రావెల్‌తో పటిష్టంగా రోడ్ల నిర్మానం చేపడతామని కేసీ అధికారులు తెలిపారు. డిసెంబరు చివరికి రోడ్డు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత 4 సంవత్సరాలుగా ఎటువంటి రోడ్డు పనులు కానీ, ఆయకట్టు పనులు చేపట్ట లేదు. ప్రస్తుతం ఆయకట్టు రోడ్డు పనులు చేపట్టడంతో మహర్దశ వచ్చిందని చెప్ప వచ్చు.రైతులకు కూడా రోడ్ల వల్ల అధిక ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు.

## ఘనంగా సోనియా జన్మధిన వేడుకలు



రాయచోటి,డిసెంబర్09,ప్రభాత వార్త:

రాయచోటి పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మధిన వేడుకలను అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకాష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముందుగా అల్లాబకాష్ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ఒక త్యాగశీలి, ధైర్యశాలి, అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా ఆమె చేసిన సేవలు ఎనలేనివన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం కర్ణాటక, తెలంగాణాలలో పథకాల అమలును నిర్వహిస్తున్నారని ఇదే రీతిలో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ పథకా లను అమలు చేసి పేదల కోసం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి నాగమునిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు రఫి, జిల్లా డిసిసి అధ్యక్షుడు మన్సూర్ ఆలీ ఖాన్, జిల్లా ఉపాధ్యాక్షుడు దర్బార్ బాషా, జిల్లా యస సి సెల్ అధ్యక్షుడు మంజునాథ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నాక్రిష్ణ, జిల్లా ఆర్టీఐ చైర్మెన్ అమీర్, జిల్లా మీడియా చైర్మెన్ నరేష్, జిల్లా కార్యదర్శి చాన్ బా షా, ఆఫ్రిన్, మండల అధ్యక్షులు హాఫీజ్ వుల్లా, రమణ, నూరుల్లా, తాలూకా మహిలా అధ్యక్షురాలు రమణమ్మ,నాగలత, నాయకులు ఖాదర్ ఖాన్, దినకర్, మొగల్ నౌషద్, బెగ్ బషీర్ అహ్మద్, మహ్మద్ అలీ ఖాన్, పట్టణ మహిళా కాంగ్రె స్ కార్యకర్తలు సమీన్ ఆయోషా, నైజీరియా, మాబ్‌జాన్ పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రణాదాతలు కండి

### మాజీ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్

రాయచోటి, డిసెంబర్ 09, ప్రభాత వార్త:



రాయచోటిలో శనివా రం ఒక గర్భిణీ స్త్రీకి ఓ పా జిటివ్ రక్తం అవసరం పడ గా వెంటనే వారు లయ న్స్ క్లబ్ వారిని సంప్రదిం చడం జరిగింది. వెంటనే స్పందించిన లయన్స్ క్లబ్ రాయచోటి పట్టణ నివాసి అయిన యస్. మణిరెడ్డి స్వచ్చందంగా వచ్చి దీప బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం దాత మణిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు ఓ పాజిటివ్ రక్తం అవసరం అనగానే తాను వచ్చి ఇచ్చానని అలాగే అందరూ ప్రతి 3నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని తెలిపారు. ఈ సందర్బంగా ఆయన అయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంమలో కోశాధికారి లయన్ హరిష్ చంద్ర, ఆర్మీ సేవా సంస్థ అధనయక్షులు ఏ బిందు రెడ్డి, యు.పవన్ రోహిత్ రెడ్డి, దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సులోచన,భవ్య, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

### – ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి రూరల్, డిసెంబరు 9, ప్రభాతవార్త:

భద్రకాళ సమేత వీరభద్రస్వామి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. రాయచోటిలోని వీరభద్రస్వామి ఆలయ పశ్చిమ రాజగోపురం, సాలహారంల నిర్మానాలకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషితో రూ.1.58 కోట్లు నిధులు మంజూరై పనులు కూడా పూర్తి కావడంతో శుక్రవారం నుంచి పశ్చిమ రాజగోపుర కుంభాభిషేక, సాలహార మహోత్సవ పూజలను ఘ నంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన పూజా కార్యక్ర మాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వేద పండితులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, కమిటీ సభ్యులు రత్నశేఖర్‌రెడ్డి, సంబేపల్లె నాయకులు వీవీ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్ – బద్వేల్ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఉట్టి శ్రీనివాసులు

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 9ప్రభాతవార్త:



జార్ఖండ్‌లో కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు ఇంటిపైన చేసిన కేం ద్ర ఐటీ దాడుల్లో 300 కోట్ల రూపాయల నగదు దొరకడం చాలా ఆశ్చర్యకరమని బీజేపీ బద్వేల్ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఉట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ యొక్క విస్తృత పరిణామానికి యావత్ దేశమంతా ఉలిక్కిపడిందన్నారు. ఒక జార్ఖండ్‌యే కాకుండా ఒరిస్సా, ఇంకా ఇతర ప్రాంతాల్లో కాంగ్రెస్ రాజ్యసభ్యుడు ధీరజ్ సాహు ఇంటిపైన ఏకాలంలో కేంద్ర ఐటి విభాగం చేసిన దాడుల్లో అధిక మొత్తంలో బంగారం కూడా దొరికిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఉగ్రవాద దాడులు, అవినీతి కుంభకోణాలు అధికంగాఉ ఉంటా యన్నారు. దేశ ప్రజానీకం కూడా దేశంలో జరుగుతున్నటువంటి వాస్తవ పరిస్థితు లను గమనించి అవినీతి పార్టీలను దూరంగా ఉంచాలని, ప్రజలు తమ ఓటు ద్వారా దేశ బహిష్కరణ చేయాలని తెలిపారు.

## పోలీస్ సిబ్బందికి అధికారులకు ఫైరింగ్ ప్రాక్టీస్

రాయచోటి,డిసెంబర్09,ప్రభాత వార్త:



అన్నమయ్య జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి శని వారం ఫైరింగ్ రేంజ్ లో శిక్షణ ఇచ్చారు. సివిల్ పోలీసు సి బ్బందికి ప్రాక్టీసు నిర్వహించిన ఏఆర్ పోలీసు అధికారులు జి ల్లా ఎస్పీ బి.క్రిష్ణారావు ఆదేశా ల మేరకు వార్షిక ఫైరింగ్ సాధ న ప్రక్రియలో భాగంగా ఫైరింగ్ రేంజ్ నందు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రాక్టీసు ప్రారంభించారు. ఈ క్రమంలో ముందుగా ఫైరిం గ్ సాధన కోసం ఉపయోగించే ఆయుదాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ పాల్గొని మంచి మెళుకువలు నేర్చుకోవాలని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అంతే గాకుండా ప్రతి ఒక్కరూ బుల్లెట్ టార్గెట్ తో పడే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు. వార్షిక ఫైరింగ్ ప్రాక్టీసులో భాగంగా ఏఆర్ డిఎస్పీ పి.మహబుబ్ బాషా, రాజంపేట డియస్పీ చైతన్య రిజర్వు ఇన్స్పెక్టర్ యస్ జావెద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సిఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న చిన్న కేసులు లోక్‌అదాలత్ ద్వారా పరిష్కారం

### ఎస్ఐ డాక్టర్ నాయక్

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త

చిన్న చిన్న మనస్పర్ధలతోను, అటు పోలీసుస్టేషన్, ఇటు కోర్టులతోను ఇబ్బం దులు పడుతున్నవారికి మెగా లోక్‌అదాలత్ ద్వారా సునాయాసంగా పరిష్కారం చేసుకోవచ్చునని రైల్వేకోడూరు ఎస్ఐ డాక్టర్ నాయక్ తెలిపారు. శనివారం మం డలంలోని జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పలు కేసులను పరిష్కరింపజేసి, వాదులు, ప్రతివాదులను మమేకం చేశారు. ముఖ్యంగా పూర్తిస్థాయిలో ఇటువంటి కార్యక్రమం ద్వారా కేసులను ఒక్కసారిగా రాజీ అయితే దాదాపు సమస్యలకు ఘోరంగా ప్రశాంత వాతావరణంలో గడుపుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు, న్యాయవాదులు మధు, సురేష్, రెడ్డయ్య, శంకరయ్య, శంకర్‌రెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త




రైల్వేకోడూరు పట్టణంలో ని వైసిపి కార్యాలయంలో శని వారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతి 47వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రా మిరెడ్డి ధ్వజారెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డిలు పాల్గొని ఘనంగా కేక్ కట్‌చేసి వైసిపి శ్రేణులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మా ట్లాడుతూ ఓ ప్రముఖ దినపత్రిక అధినేత వైఎస్ భారతి మనసున్న మహిళా అని, అదేవిధంగా తనవంతు ఇతరులకు సహాయం చేయడంలో భారతికి సాటిరారని ఆయన అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలోని మండలస్థాయిలో ఉన్న శ్రేణుల నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైసిపికి చెందిన సుధాకర్‌రాజు, గునిశెట్టి రమేష్, మార్కెట్‌కమిటి చైర్మన్ సుబ్బరామరాజు, వైఎస్ అన్వర్‌బాషా, వైఎస్ కరిముల్లా, రాజగోపాల్, క్రిష్ణారెడ్డి, బత్తల సుబ్రమణ్యం, కొప్పుల శంకరయ్య, సంతోష్, దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, రామక్రిష్ణ, శెట్టిగుంట షఫి, రాజారెడ్డి, కె.రమణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట, నందలూరులో లోక్‌అదాలత్‌లో పెద్దఎత్తున కేసుల పరిష్కారం

### జూనియర్ సివిల్ జడ్జి కె.లత



రాజంపేట అర్బన్, డిసెంబరు 9 ప్రభాతవార్త

రాజంపేట, నందలూరు కోర్టుల పరిధిలో శనివారం నిర్వహించిన లోక్‌అదా లత్ కార్యక్రమాల్లో పెద్దఎత్తున కక్షిదారుల కేసులు పరిష్కారమైనట్లు జూనియర్ సివిల్‌జడ్జి కె.లత పేర్కొన్నారు. రాజంపేట, నందలూరు కోర్టుల్లో స్థానిక లీగల్ సెల్ సర్వీసెస్ అథారటి ఆధ్వర్యంలో లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నందలూరులో 625 కేసులను పరిష్కరించారు. సివిల్ కేసుల్లో 21.16 లక్షలు, క్రిమినల్ కేసులకు సంబంధించి 87200 రూపాయలు ఫిర్యాదుదారులకు కేసుల పరిష్కారం ద్వారా అందజేసినట్లు పేర్కొన్నారు. పిఎల్‌సి కేసులలో 1.87 లక్షలు, బ్యాంకు పిఎల్‌సి కేసుల్లో 1.50 లక్షలు లబ్దిదారులకు లాభం చేకూర్చినట్లు చెప్పారు. ఇతర క్రిమినల్ కేసుల్లో 2.31 లక్షలు గవర్నమెంట్ ఖాతాకు జమ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎపిపి ఉమారాణి, రెహాన రసూల్, న్యా యవాదులు బి.నరసింహులు, మహ్మద్‌అలీ, ఆనంద్‌కుమార్, షమివుల్లాఖా న్, సుబ్బరామయ్య,అనుదీప్, మీనా, మోహన్, శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుళ్లు, పారాలీగల్ వాలంటీర్‌లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అ లాగే రాజంపేట కోర్టుకు సంబంధించి 755 కేసులకు శాశ్వత పరిష్కారాన్ని చూ పారు. తద్వారా 1.16 కోట్ల సొమ్ముకు సంబంధించి పరిష్కారం లభించినట్లు చెప్పారు.

## ఆధ్యాత్మిక చింతనను పెంచేందుకు భక్తిభావం పెరిగేందుకు పాదయాత్ర దోహదం

### భానుమూర్తిశర్మ పాదయాత్రలో ఎమ్మెల్యే మేడా



రాజంపేట అర్బన్, డిసెంబరు 9 ప్రభాతవార్త

ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనను, భక్తిభావాన్ని పెంచేందుకు సామూహికంగా చేపట్టే పాదయాత్రలు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చెర్లోపల్లె రామాలయం నుంచి 31వ సారి దేవరకొండ భానుమూర్తిశర్మ తిరుమల పాదయాత్ర బృందానికి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి రాజంపేటలో ఘనస్వాగతం పలికారు. పాదయాత్ర నిర్వహిస్తున్న భానుమూర్తిశర్మను దుశ్శాలువతో సన్మానించారు. పాదయాత్ర బృందంలోని భక్తు లందరికి స్థానిక అశోక్ గార్డెన్స్‌లో శనివారం ఉదయం అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. స్వయంగా ఎమ్మెల్యేనే శ్రీవారి భక్తులకు అల్పాహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమా చార్యులు కలియుగదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాద సన్నిధికి వెళ్లిన నడకదారిలోనే భానుమూర్తిశర్మ 3 దశాబ్దాలుగా పాదయాత్ర చేపట్టడం సామాన్య మైన విషయం కాదన్నారు. వందలు, వేల సంఖ్యలో భక్తులు సామూహికంగా పాదయాత్రలో పాల్గొనడం ఒక పండుగ వాతావరణంగా కనిపిస్తుందన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

బద్వేలు, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

అఖిలభారత కాంగ్రెస పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 77వ పుట్టినరోజు సందర్భంగా బద్వేలు కాంగ్రెస్ నాయకులు అచ్యుతరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో కేక కట్‌చేశారు. పార్టీ అధ్యక్షులు అచ్యుతరాజు, పీసీసీ మెంబర్ ఇమాంసాహెబ్, బద్వేలు మండల అధ్యక్షులు చిన్నపరెడ్డి, యూత్ కాం గ్రెస్ పార్టీ నాయకులు షేక్ మహబూబ్ బాష, షేక్ సయ్యద్ బాష తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలకోసం అహర్నిషలు సోనియాగాంధీ పనిచేయడమే కాకుండా రాష్ట్రంలో ప్రభుత్వాలను ప్రజలకోసం పనిచేసేలా మార్గదర్శకాలు జారీ చేస్తున్నారన్నారు. దానికి ఉదాహరణే తెలంగా ణాలో ప్రభుత్వం రావడమే కారణమన్నారు.

## ప్రజలకు దూరంగా డిఎస్‌పి కార్యాలయం మార్పు

### గుట్టుచప్పుడు కాకుండా ఎర్రబల్లెకు తరలింపు



రాజంపేట అర్బన్, డిసెంబరు 9 ప్రభాతవార్త

రాజంపేట సబ్‌డివిజన్ పోలీసు కార్యాలయాన్ని గుట్టుచప్పుడు కాకుండా మండలంలోని ఎస్.యర్రబల్లెకు తరలించారు. నేటినుంచి డిఎస్‌పి కార్యాలయం జాతీయ రహదారిలోని బ్రేక్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వెనుక ఉండే ఉద్యానవన కార్యాలయం ప్రాంగణంలో డిఎస్‌పి కార్యాలయం పని చేస్తుందని డిఎస్‌పి విఎన్ కె చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌ఎస్ రోడ్డులో డిసిఎంఎస్ కార్యాలయం లో గత దశాబ్దకాలంగా డిఎస్‌పి కార్యాలయం ఉండేది. ప్రభుత్వ రంగంలోని డిసిఎంఎస్ సంస్థ డిఎస్‌పి కార్యాలయాన్ని ఖాళీ చేయాలని ఎందుకు ఆదేశాలు జారీ చేసిందో స్పష్టత లేదు. అసలు డిసిఎంఎస్ పాలకవర్గం డిఎస్‌పి కార్యాల యాని ్న మార్పు చేయాలని ఆదేశించిందో లేదో సమాచారం లేదు. మరో ప్రభుత్వ ఉద్యానవన శాఖ కార్యాలయమైన అక్కడికి తరలించడం ప్రజలకు ఇబ్బందిగానే చెప్పవచ్చు. డిఎస్‌పి కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంచకుండా పట్టణా నికి దూరంగా మార్పు చేయడంపై సర్వత్రా విమర్శలు

## మిల్లెట్స్‌తో సంపూర్ణ ఆరోగ్యం

### మున్సిపల్ ఇన్‌చార్జీ వైఎస్ మనోహర్‌రెడ్డి



పులివెందుల, డిసెంబరు 9 ప్రభాతవార్త

ప్రతి మనిషికి సంపూర్ణ ఆహారం మిల్లెట్స్ తో లభిస్తుంది అని మున్సిపల్ ఇంచార్జీ వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు.స్థానిక రాణి తోపు నందు మిల్లెట్స్ తో తయారు చేసిన ఫుడ్ కోర్టు ఫెస్టివల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి నిర్వహకులు వివరిస్తూ మిలెట్స్ తో తయారు చేసిన ఆహార పదార్థాలను తినడం వలన మనిషికి అన్ని విటమినులు లభిస్తాయి అని దీనివలన డయాబెటిస్,రక్తపోటు వంటి రోగాల దరిచేరవు అని అన్నారు.పిండి వంటలు కూడా తయారు చేసుకోవ చ్చు అని అలాగే ఈ పదార్థాలు తినడం వలన శారీరక బలం చేకూరుతుంది అని అన్నారు.అనంతరం మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ మిల్లెట్స్ తయారీ చేసిన పదార్థాలను తిన్నారు.నిర్వహకులు ఈరోజు రేపు రెండు రోజుల పాటు జరుగుతుంది అని ప్రజలకు అవగాహన కోసం ఉచితంగా ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రమీలమ్మ,వైస్ చైర్మన్ హాఫీజ్ ,తదితరులు పాల్గొన్నారు.

MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
(UGC-AUTONOMOUS INSTITUTION)
Madanapalle - 517325, Annamayya Dist., Andhra Pradesh

MBA & MCA - Admissions Notification
Category – B Admissions AY: 2023-24

A few seats are available in MBA & MCA. The eligible candidates are required to attend in person along with original certificates on 12-12-2023 at 10:00 AM. Admissions will be made as per the guidelines of APSCHE.

For Further details logon to www.mits.ac.in
Contact: 8712655132/8712655138/8712655134/9100601116